❀ కథానిక



ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 1997 దీపావళి ప్రత్యేక సంచిక

# ఒప్పందం


కప్పగంతుల మల్లిఖార్జునరావు


శారదకు అసహనంగా వుంది. చిరాగ్గా వుంది. కచ్చిగా వుంది. పిచ్చెక్కినట్లుంది. భోరున ఏడుద్దామనిపిస్తోంది.

ఉండటానికి పెద్ద భవనం. తిరగటానికి కారు వుంది ఆమెకు. ఫోనులు, టీవీలు, వీడియోలు వున్నాయి. రకరకాల తినుబండారాలతో ఫ్రిజ్ కడుపుతో వున్న యువతిలా ఎప్పుడూ కళకళలాడుతూ వుంటుంది. చెక్కుబుక్కు, బ్యాంకీలో బాలన్స్ తరగని నిక్షేపాల్లా వున్నాయి.

అయినా ఆరాటం... అశాంతి... అసంతృప్తి....

పెళ్ళికి ముందు, పెళ్లయిన తర్వాత కూడా ఆ పదాలకు అర్థం తెలీదామెకు.

పుట్టింట్లో తల్లిదండ్రులంతా గారాబంగా పెంచారామెను. పెళ్ళయ్యాక భర్త అంత అపురూపంగా చూసుకొన్నాడు.

యీ అశాంతి, అసంతృప్తి, ఆరాటాలు ఆమెకు ఇటీవలే అనుభవంలోకి వచ్చాయి.

అందుక్కారణం ఆమెకు తెల్సు. వాటిని వదిలించుకొనే మార్గం కూడా తెల్సు... కానీ...

ఆమెకిప్పుడే ఉపశమనం కావాలి. జుట్టు పీక్కోవడం, బట్టల్ని చించడం, అద్దాలు పగలు గొట్టడం, వంటింట్లో పాత్రల్ని విసిరి కొట్టడమో... ఏదో ఒకటి చేయాలి.

శారద స్విచ్ నొక్కింది. ఆ బజర్ శబ్దం విని తోటమాలి, వాచ్‌మెన్ పనివాళ్ళు పరుగుల మీద ఆమె ముందుకొచ్చి అటెన్షన్‌లో నిలబడ్డారు. ఏవేవో వాళ్ళు చేయని తప్పుల్ని చూపించి, వొక్కడిని విడివిడిగా, సామూహికంగా తిట్టి, ఉద్యోగంలో నుంచి తీసేస్తానని బెదిరించి పంపించింది.

అమ్మయ్యా! బరువు కొంత తగ్గినట్టనిపించింది.

తృప్తిగా నిట్టూర్చబోతుండగా భర్త ఫోటో కన్పించింది.

మళ్ళీ ఆతడిని గురించిన ఆలోచనలు... అశాంతి...

శారద భర్త పేరు శ్రీరామచంద్రమూర్తి. పూర్తిపేరుతో పిల్చుకోడం, పిలిపించుకోడం అతని కిష్టం లేదు. ఆ విషయం అందరికీ చెప్పి 'మూర్తి' అన్న పేరును అలవాటు చేశాడు. తన పేరులో శ్రీరామచంద్రుడు అంతర్థానమయ్యేలా చేసుకొన్నాడు.

మూర్తి అందగాడే. ధనవంతుడే. మాటకారి. యీ లక్షణాలున్న యువకుడు ఏ ఆడపిల్లను ఆకర్షించేడా? శారదా అతడిని మనసారా ప్రేమించి పెళ్ళి చేసుకొంది. అతడిని తన భర్తగా చెప్పకొని గర్వించింది. అతడే తన లోకమనుకుంది. అతడూ అలాగే అనుకోవడం వల్ల ఆనందమే ఆనందం!

మూడేళ్ళు అలా గడిచేక ఆమె ఆనందానికి బ్రేక్ పడింది.

అతను ఇంటికి ఆలస్యంగా రాసాగేడు.

'ఏం చేయను? ఇంట్లో నీ ఎదుట కూర్చొంటే వ్యాపారం పెరుగుతుందా? మార్కెట్‌లో పోటీని తట్టుకొని నిలబడాలంటే కష్టపడక తప్పదు శారదా'

'కానీ మీరు సాయంకాలానికన్నా యింటికి రాకపోతే నాకేం తోచదండీ. నన్నేం చేయమంటారు?'

'హాయిగా టీవీలో వంద ఛానళ్లు మార్చిమార్చి చూడు. ఆడియో కేసెట్లు విను. పుస్తకాలో, పత్రికలో చదువుకో. యింట్లో నీకేం తక్కువ? లేకపోతే మహిళా మండలిలో చేరి సోషల్ సర్వీసు చేయి. నన్ను మాత్రం నీ ఎదుట కూర్చోమనకు. బిజినెస్ దెబ్బతింటుంది'

'ఎన్ని వుంటే మాత్రం భర్తతో గడిపిన సుఖం వస్తుందా' ఆమె మనసులోనే అనుకొని బాధపడింది.

పోనీలే అని ఏదో ఒక మహిళా మండలిలో చేరింది. పదిమంది స్త్రీలు పరిచయం అయ్యారు. కానీ ఎవరితో స్నేహం చేసుకోబుద్ధి కాలేదామెకు. ఆమెకు వాళ్ల మనః ప్రవృత్తి నచ్చలేదు.


వాళ్ళు ఇతరుల్లో దోషాలనే వెతుకుతారు. ఆ తప్పుల్ని ఎదురుగ్గా ఆ వ్యక్తికి చెప్పరు. పరోక్షంలో విమర్శిస్తారు. ప్రచారం చేస్తారు.

శారద తత్వానికి ఆ ధోరణి సరిపడదు. ఆమె ఇతరుల్లో మంచినే చూస్తుంది. ఏదన్నా చెడు కన్పిస్తే మొహం మీదనే చెప్తుంది.




## రంభాకేళి–నవ్వులపాళీ

మునిమాణిక్యంగారికి భలే చతురులైన స్నేహితులు వుండేవారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శివశంకరస్వామిని మాణిక్యంగారు కలిసి వోసారి మా బందరు రాకూడదూ అని అడిగారు. నాకు తీరిక లేదన్నారు స్వామిగారు. అంతటితో ఊరుకోకుండా "నేనెట్లాగో కొన్ని రోజుల్లో జైలు కెళ్లాలి కదా! మళ్ళీ బందరు కూడా రానా అని సాగదీశారు. బందరు జైలు లాటిదన్న వక్రోక్తి ధ్వనిస్తూ. అప్పటికి సరదాగా అలా అన్నా ఆ తర్వాత ఆయన బందరుకెళ్ళి మాణిక్యం గారింట బసచేశారు. ఆ సందర్భంగా వాళ్ళు మాటల్లో పడిపోయారు. ఇంతలో మునిమాణిక్యం గారి సతీమణి ఏవండోయ్ అబ్బాయ్ చాలాసేపటి నుంచి కనపడటం లేదు అంటూ కేకవేశారు. స్వామిగారు ఠక్కున అందుకున్నారు. మీవాడా? "అదుగో 'రంభాకేళి'లో రంజుగా వున్నాడు" అని చమక్కు పేల్చారు. రంభావృక్షం (అరటి చెట్టు) కింద ఆడుకుంటున్న ఆ పిల్లాడిని చూసి! స్వామిగారి చమత్కారానికి అంతా హాయిగా నవ్వేశారు.



భార్యా భర్తలు ఒకరితో ఒకరు పోటీపడి విచ్చల విడిగా

తిరగడం వెనక కారణాలేవిటి?




# స్త్రీకి సృష్టికర్త నిగ్రహ శక్తిని,

మూడు నెలల నిండక ముందే మొహం మొత్తింది. మహిళా మండలికి వెళ్ళం మానేసింది. క్రమంగా మూర్తి అప్పుడప్పుడూ రాత్రి యింటికి రావడం మానేసేడు. క్యాంప్‌లకని వెళ్ళి ఏకంగా నాలుగయిదు రోజులు యింటికి వచ్చేవాడే కాదు. అదేమంటే బిజినెస్... బిజీ...

'డబ్బు సంపాదించేదెందుకండీ?' వొకరోజు భర్తను నిలదీసింది శారద.

'సుఖించడానికి'

'డబ్బు సంపాదిస్తున్నారు మీరు. అయినా మీకు సుఖం లేదెందుచేత?'

ఆశ్చర్యపోయాడు మూర్తి

'నాకు సుఖం లేదని నీకెవరు చెప్పేరు?'

'నేనిక్కడ... మీరెక్కడో? యింక మీకు సుఖం ఎక్కడి నుంచి వస్తుందండీ? డబ్బు యిచ్చే సుఖాలకు వొక పరిమితి వుంది. ఆ పరిమితి దాటితే ఆ సుఖాలు 'బోర్' కొడ్తాయి. మనసుకు సుఖాన్నిచ్చేది – వొక మంచిమాట ... ప్రేమ... ఆ అనుభూతులు. మనం యిలా రోజులు రోజులు మొహాలు చూసుకోపోతే, డబ్బు పెట్టి కొనుక్కో లేని ఆ అనుభూతుల్ని నష్టపోతామండీ. మనుకున్న డబ్బు చాలు. మనసును రంజింపచేసే అనుభవాల్ని పండించుకొందామండీ'.

'నువు పిచ్చిదానివా శారదా. ఏవేవో ఆలోచించి. కష్టాలను, అశాంతిని కొని తెచ్చుకోకు. నువ్వు జీవితాన్ని ఆనందించు. నన్ను ఆనందించనివ్వు' అంటూ అతను వెళ్ళిపోయాడు కేంప్‌కి...

....................

'తెలుగు సాహిత్యం ప్రేమ' అన్న విషయంపై ఎవరో వొక ప్రసిద్ధ రచయిత మాట్లాడుతున్నారని తెల్సి ఆ సభకు వెళ్ళింది శారద.

ఆమెకు సభలకు వెళ్ళే అలవాటు లేదు. సాహిత్యాభిలాష కూడా లేదు. అయినా వెళ్ళింది. మనశ్శాంతి దొరకుతుందేమోన్న ఆశతో.

అప్పటికి నాలుగు రోజులుగా మూర్తి యింటికి రాలేదు. మర్నాడు వస్తానని ఆఫీసు నుంచి ఫోన్ చేసి వెళ్ళిపోయాడు. కంపెనీలో ఎవ్వరూ అతని ఆచూకీ చెప్పలేక పోతున్నారు.

ప్రసిద్ధ రచయిత ప్రేమను గురించిన నిర్వచనాలు చాలా చెప్పేడు. రకరకాల ప్రేమల గురించి చెప్పేడు. ప్రేమకు, ఆరాధానకు గల వ్యత్యాసాన్ని చెప్పేడు.

'ప్రేమ' ఆరాధాన రెండూ మనో సంబంధమైనవే. మాటల ద్వారా, చేష్టల ద్వారా హృదయం ద్వారా ప్రేమ వ్యక్తమవుతుంది. అంటే ప్రేమకు రూపం యివ్వవచ్చు. కానీ ఆరాధనకు రూపం లేదు. అది కేవలం భావ సంబంధమైనది.

ఆమెను అతని ఉపన్యాసం ఆకట్టుకొంది. అతను మాట్లాడుతున్నంత సేపు ఆ కంఠాన్ని ఎక్కడో విన్నట్లు, ఆ రూపాన్ని ఎప్పుడో చూచినట్లు అనిపించింది.

ఎక్కడ? ఎక్కడ? ఎక్కడో? అతని పేరు శ్రీధర్. ఆ పేరు ఎక్కడా విన్నట్లు గుర్తులేదే!

'క్షమించండి.. మీరు శారద కదూ?' ఆమె వెళ్ళబోతుంటే అతనే దగ్గరికొచ్చి పలకరించాడు.

'అవును. మీరు?

'మనం వొకటే కాలేజీలో చదివేం. మీ కన్నా నేను రెండేళ్ళు సీనియర్. నేను అప్పట్లోనే కథల్ని రాసేవాడిని. కాలేజీలో మీరు...'

అవును. అప్పట్లో తను కాలేజీకి 'బ్యూటీ క్వీన్' విద్యార్థులు తన చూపుకోసం, మాట కోసం పరితపించేవారు. రకరకాల వేషాలు వేసేవారు.

ఆమె అనుకోకుండా నవ్వేసింది.

'ఎందుకు నవ్వుతున్నారు? రోడ్ సైడ్ రోమియోలు గుర్తుకొచ్చారా?

'కాదు. వాళ్ల చేష్టలు గుర్తుకొచ్చి. నేను ఎవరి మొహాన్ని చూచిన గుర్తులేదు'

కాస్సేపు ఆ నాటి విషయాలు గుర్తు చేసుకొన్నారు.

'మీరు యీ కార్యక్రమానికి కొస్తారనుకోలేదు. మిమ్మల్ని ప్రేక్షకుల్లో చూచి ఆనందంతో ఉప్పొంగి పోయాను. యివాళ నా ఉపన్యాసం రక్తి కట్టడానికి కారణం మీరే.

అతని మాటల్లో పొగడ్తకన్నా సిన్సియారిటీయే కన్పించింది శారదకు.

వీలైతే రేపు మా యింటికి రండి వొకసారి. ఆమె తనకు తెలియకుండానే అతడిని ఆహ్వానించింది.

'ఆనందంగా వస్తాను. కానీ మీ భర్తగారిని పరిచయం చెయ్యాలి.

మీ దంపతులకు నా రచనల్ని బహుమతిగా తీసుకొస్తాను. స్వీకరించాలి.

ఆమె మాట్లాడలేదు.

మర్నాడు అతను చెప్పిన సమయానికి ఠంచన్‌గా వచ్చాడు.

'మీ శ్రీవారిని పరిచయం చెయ్యండి. ఆయన్ని చూడాలన్న కోరికగా వుంది నాకు'

'ఆయన కాంప్‌కు వెళ్ళారు.

'పోనీ ఫోటోనైన చూపించండి'

ఫోటో చూచి తృప్తిగా నిట్టూర్చాడతను

'మీకు తగ్గ వ్యక్తినే ఎన్నుకున్నారు. కంగ్రాచ్యులేషన్స్'

అతను ఫోటోను, శారదను తదేకంగా చూస్తూ అలా వుండిపోయాడు.

'శారద. మీకు తెలియదు. కానీ వొక నిజం చెప్పవా?'

'చెప్పండి'

'కాలేజీలో చదివే రోజుల్లో మిమ్మల్ని నేను కూడా ప్రేమించాను'

ఆమె బిగ్గరగా నవ్వింది. 'అంటే మీరన్న



## స్వయిగలిజమ్ అనగా..

అబద్ధం ఆడటం అంత వీజీయేం కాదు. అవలీలగా నోటికొచ్చినది పరమ సత్యంగా చెప్పడం ఆర్టుల్లో కెల్లా ఆర్టు. అబద్ధం ఆడితే గోడ కట్టినట్టుండాలి అంటారు అందుకే! అబద్ధాలని నిజాలని కలిపి జనాన్ని వుక్కిరిబిక్కిరి చేయడాన్ని స్వయిగలిజమ్ అంటారట! హాలీవుడ్‌లో ఈ బాపతు జనం హెచ్చు. అవసరం కోసం అబద్ధాన్ని నిజాన్ని కలిపి చెప్పడంలో శామ్‌స్వయిగల్ అనే సుప్రసిద్ధ నిర్మాత దర్శకుడు ఆరితేరి పోయాడు. ఆయన పేరుమీదే ఈ కళ కన్నువిప్పింది. వ్యాపారాభివృద్ధికి, ఆత్మరక్షణకు ఈయనగారు అలవోకగా అబద్ధాలను చెప్పేసేవాడు. ఫలానా బిజీ స్టార్ దగ్గరకెళ్ళి మీ కోసం సిద్ధం చేసిన సినిమా వేరే ఆయనతో ప్లాన్ చేశాం అని వూరించి వుడికించి అతడి డేట్స్ కొట్టేసి ఆపై సినిమా కథా కమామీషు మొదలు పెట్టేవాడు. ఇలాటి కళలు చేసిచేసి దొరికిపోయిన పిమ్మట అయ్యగారి బండారం బయటపడి అబద్ధాలాడే విద్యకు 'స్వయిగలిజమ్' అని ఆయన పేరే పెట్టారు సాహిత్యకారులు.

# క్షమాగుణాన్ని ఇచ్చాడా?



ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

రోడ్‌సైడ్ రోమియోలలో మీరు వొకరన్న మాట!'

'కాదు. నేనలాంటి వేషాలు ఏవ్వడూ వేయలేదు. మీకు ఉత్తరాలు కూడా రాయలేదు.

'మీరు వన్నిప్పటికీ యింకా ప్రేమిస్తున్నారా?'

'ఊహు ఆరాధిస్తున్నాను. నా కథలు నవలలు చదవండి. మీకే తెలుస్తుంది.

'ఎలా?'

'నా రచనలో చాలా వాటిల్లో మీరే ప్రధాన పాత్ర'

ఎడారిలో వాన కురిసినట్లు, ఆమె మనసును, అతని మాటలు చల్లపరిచారు.

తన భర్త తనను ప్రేమిస్తున్నాడు. కానీ తనకు తెలియకుండానే శ్రీధర్ ఆరాధిస్తున్నాడు. ప్రేమకన్నా ఆరాధన గొప్పది.

ఓహ్....!

....................

ఫోను మోగింది.

'నేను శారదా. మహిళా మండలి కార్యదర్శిని నీ భర్తను గురించి గొప్పలు చెప్పకొన్నావు కదా? మనుషుల్లో మంచిని చూడాలని వాదించావు కదా? యిప్పడేం చేస్తావ్?

'ఏమయింది?'

'ముందుగా విషయం చెప్తే నమ్మవు నువ్వు. పైగా మా దృష్టి మారాలంటావు. అందుచేత ముందుగా ప్రూఫ్ చూసుకో. యివాళ్ల రాత్రి ఎనిమిది గంటలకు....'

వివరాలు చెప్పేసి ఫోన్ పెట్టేసింది. మహిళా మండలి కార్యదర్శి జయప్రభ.

ఎనిమిది గంటలకే ఆమె చెప్పిన చోటుకు వెళ్లింది.

అక్కడ... అక్కడ....

ఆమెకు తల తిరిగిపోయింది.

'మీ ఆయన రాసలీలలు చూచావుగా? ఇప్ప డేమంటావు?' జయప్రభ వ్యంగ్యంగా అడిగింది ఫోన్‌లో.

'ఏమంటాను? మీరు రైటంటాను. థాంక్స్ చెప్తాను'

'యిప్పడు ఏం చేస్తావ్?'

'ఏం చెయ్యమంటారు?'

'నీ భర్త తన అందాన్ని, డబ్బును హోదాను ఉప యోగించి లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. నువ్వేమో కలలుగంటూ, నీతులు చెప్తూ ఇంట్లో కూర్చున్నావ్. బయటకి రా. లోకాన్ని పరిశీలించు. నీ భర్తను సంస్కరించుకొంటావో, తిరస్కరిస్తావో అది నీ యిష్టం. కానీ నీ కిప్పడు మా మహిళా మండలి తోడే కావాలి. ఏమంటావ్?'

'అక్కర్లేదు. యిది నా వ్యక్తిగత సమస్య. నేను పరిష్కరించుకొంటాను. థాంక్స్'

..... ...... ......

..... ...... ......

"డియర్ నాదో కోరిక. తీరుస్తావా?"

తనకీ పరిచయం అయిన ప్రతి స్త్రీ వేసే ప్రశ్నే యిదే. తన కోరికను తీర్చేముందు తను వాళ్ల కోరికను తీర్చాలి. మూర్తి కిది మామూలే.

'బై ఆల్‌మాక్స్. నీ కోరికల్ని తీర్చడానికేగా నేనుంది. ఐ లౌయియూ. కమాన్...' క్విక్... అడుగు'

'నీ వొడిలో, కౌగిలిలో కరిగిపోతూ... నిండు వెన్నెల రోజు తాజ్‌మహల్‌ని చూస్తూ నీతో నా ప్రేమను పండించుకోవాలని కోరికగా వుంది. యీ ఎయిర్ ఖండిషన్ గది, యీ బెడ్ అంటే నాకు అలెర్జీ'

'అదెంత భాగ్యం... ప్రయాణానికి ఏర్పాట్లు చేస్తాను. పౌర్ణమి ఎప్పడు?!'

'ఎల్లుండి'

'అయితే రేపు ఫ్లయిట్‌కే మన ప్రయాణం... కానీ యీ క్షణం వృధా చెయ్యడం...'

'నో... నో... డియర్. ఆ నిండు వెన్నెల్లో... ముంతాజ్ సాక్షిగానే మన ఫస్ట్ కిస్...' ఆమె అతని కోరికను తిరస్కరించి వెళ్లిపోయింది.

కొద్దిసేపు నిరాశ... నీరసం...

అంతలోనే యీ కొత్త పిట్టను పట్టడానికి తన పడ్డ కష్టం, వేసిన ప్రణాళికలు గుర్తుకొచ్చాయి.

'వొక్కొక్క స్త్రీది వొక్కొక్క తత్వం. వొక్కక్క అభిరుచి. అన్ని రుచుల్ని అనుభవించటంలోనే వుంది థ్రిల్!' అనుకొన్నాడు.

పి.ఎ.కు ఫోన్‌చేసి ప్రయాణ ఏర్పాట్లు పురమా యించాడు.

శారద గుర్తుకొచ్చింది.

యింతమంది స్త్రీలను చూచాడు తను. కానీ శారద అందం ఎవరికీ లేదు. కాకపోతే శారద తన భార్య. తన స్వంతం ఆమె అందాన్ని ఎప్పడు కావాలంటే అప్పడు తను అనుభవించవచ్చు.

మిగతా వాళ్ళు అలాకాదే! యింతవరకు తను శారదను తప్ప మరెవ్వరినీ మనస్ఫూర్తిగా ప్రేమించ లేదు. వాళ్ళను అనుభవించటానికి ప్రేమించినట్లు నటిస్తున్నాడు. ఎందుకు? యీ 'వెరైటీ అను భవం' కోసం! అదే తన బలహీనత! తప్పని తెలిసినా, శారదకు ద్రోహం చేస్తున్నావని మనసు అప్పడప్పడు హెచ్చరించినా, తను మనసుకు బానిస అవుతున్నాడు. కోరికలకు లొంగిపోతున్నాడు.

కారు పోర్టికోలో ఆపి 'శారదా' అంటూ లోపలికి పరుగుతీసేడు.

శారద యింట్లో లేదు. ఎక్కడికెళ్ళిందో ఎప్పడొ స్తుందో ఎవరికీ తెలియదు.

ఎవరో పురుషుడు ఉదయం వచ్చాడు. అతనితో కల్సి వెళ్లింది.

ఆ రాత్రి మూర్తికి నిద్రపట్టలేదు. ఒంటరితనం ఎంత భయం కరమైనదో అనుభవమయింది.

"దీపావళి రోజు వర్షం కుండపోతగా వస్తే బావుణ్ను!" అన్నాడు కుటుంబరావు

"ఎందుకండీ అలా కోరుకుంటారు?" అనడిగింది సతీ మణి సందేహంగా.

"హి..హి... టపాకాయల ఖర్చు తప్పతుందిగా" చెప్పాడ తను.

— లక్కరాజు ప్రపుల్లచంద్ర



## నిర్–వచనం

పరుల కష్టనష్టాలు పట్టించుకోని వాడు జీరో! పరులను కష్టపెట్టి తాను సుఖించే వాడు నీరో!! పరులను సుఖపెట్టి తానూ సుఖపడేవాడు హీరో!!

# చలంగారి చమక్కు



చలంగారితో చమత్కారాలు ఆడటం అంత వీజీకాదు. వొకాయన వోరోజు తీరి కూర్చుని చలంగారికో ప్రశ్న సంధించాడు. "అయ్యా మీ రచనల్లో కనిపించే జలజ పత్రసుగంధాలు, శిరీష పుష్పాలు పారసపత్రాలూ ఈ లోకంలో ఎక్కడయినా కనపడతాయిటండీ అని ప్రశ్నించాడు.

"చూడునాయనా అవన్నీ కవుల చెట్లు, కవుల ఆకులు, కవుల పువ్వులు. నీలాంటి వారికి కనపడవు. అని చురక అంటించారు. వుంకో ఆయన చలంగారికి వో విచిత్ర వుత్తరం రాశాడు. మీకు వుత్తరం రాయడానికి కూడా నా వద్ద డబ్బులు లేకుండా అయిపోయాయి. అందుకే ఆలస్యం అయింది అని రాశాడు. పోనీలే పాపం! మీ ఇంట్లో చుట్టాలు కూడా చేరారన్నమాట అని కపీమని తిరుగు సమాధానం రాశారు చలం!

ఎవరా వురుషుడు? అతనితో ఎక్కడికెళ్లింది? యిప్పుడేం చేస్తుంటుంది?

అతని కెన్నెన్నో అనుమానాలు!

'ఛీ ఛీ... శారద అలాంటిది కాదు. ఆమె తనని ప్రేమిస్తోంది' మనసుకు వచ్చ చెప్పబోయాడు.

'నువ్వు మాత్రం శారదను ప్రేమింటం లేదూ? మరి నువ్వు స్త్రీలను వొంటరిగా తీసుకుపోయిన చేస్తున్నదేమిటి?' మనసు తిరగబడి అతడిని ప్రశ్నించింది.

తెల్లవారింది. కంపెనీ కెళ్ళాడు. మళ్ళీ అంత మామూలే. ఆ సాయంకాలం ఫ్లయిట్‌లో ఢిల్లీ... అక్కడినుంచి ఆగ్రా.. .

తీరా తాజ్‌మహల్ దగ్గరికెళ్లే సరికి ఆకాశంలో మేఘాలు... వెన్నెలని తమ బాహువులలో బంధించినట్లు... తమలో ఐక్యం చేసుకొన్నట్లు....

'యిప్పుడేం చేద్దాం... వెన్నెల వస్తుందో రాదో?'

'వచ్చేదాకా ఎదురుచూద్దాం!'

'ఎంతకాలం?'

'ఎంతకాలమైనా సరే అందం కోసం, ఆనందం కోసం ఎదురుచూడ్డంలోనే వుంది థ్రిల్! అనుభవించేసేక పాతబడిపోతుంది కదా? అలా చూడు. ఆ జంట ఆకాశంలోకి వెన్నెల కోసం ఎలా చూస్తున్నారో?'

అతనా జంట వైపు చూశాడు.

ఆ జంటలో ఆమె.... ఆమె...!

అతనికి తల తిరిగినట్లయింది. కళ్ల ముందు కారుచీకటి... చీకటి తెరలు!

ఆమె సరిగ్గా అదే సమయంలో అతనివైపు చూసింది. యిద్దరి కళ్ళు వొక్క అర నిమిషం కల్సుకున్నాయి. ఆ తర్వాత వాలిపోయాయి.

'అటు చూడు డియర్... మేఘాలను తప్పించుకొని చందమామ వెన్నెల్ని విరజిమ్ముకు వస్తున్నాడు.'

అతని ప్రేయసి ఉనికినే మర్చినట్లు విసవిసా నడిచి వెళ్లాడు!

..... ...... .......

..... ...... .......

నవ్వుతూ తుళ్లుతూ హుషారుగా కారుదిగి ఇంట్లో కొస్తున్న శారదను చూడగానే మూర్తికి ఉక్రోషం, అసూయ, కసి, ఆవేశం పొంగివచ్చాయి.

కానీ శారద మొహంలో అలాంటి బాధగాని, పశ్చాత్తాపంగాని కన్పించటం లేదు. పైగా ఏదో విజయగర్వం! ఆనందం!!

'ఆగు' అతని కోపంగా అరిచాడు.

ఆమె ఆగకుండా వెళ్లి సోఫాలో చేరబడి 'కుక్... టూ కప్స్ ఆఫ్ కాఫీ. అర్జంట్' అని ఆర్డర్ జారీచేసింది.

'ఎవరతను?'

'ఎవరామె?'

ఆ ప్రశ్న అతని అహంకు చెంప దెబ్బఅయింది.

'నేను పురుషుడిని'

'నేను స్త్రీని'

'కనుకనే సిగ్గు ఎగ్గు వుండాలి. పర పురుషుడితో తిరగడం గొప్పనుకొంటున్నావా?'

'సిగ్గు స్త్రీలకే కాదు. పురుషులకూ వుండాలి. పర స్త్రీలతో తిరగటం పరుషత్వానికి నిదర్శనమా?'

'శీలం కోల్పోయిన స్త్రీ అంటే నాకు పరమ అసహ్యం'

'శీలంలేని పురుషులంటే నాకూ అంతకన్నా అసహ్యం. నీతో తిరిగిన స్త్రీలంతా శీలాన్ని కోల్పోయిన వారు కాదా? నీతో తిరిగేక కూడా నీ శీలం, వాళ్ల శీలం భద్రంగా వుందా?'

'నా తప్పను నేను అంగీకరిస్తున్నాను. ఏం చేయను? స్త్రీ లోలత్వం నా బలహీనత. అది తెల్సుకొని పశ్చాత్తాప పడటమే నా బలం'

'ఆహా!'ఏం వేదాంతం? ఏం గొప్ప? బలహీనత కనుక తప్పులు చేయటం.... పశ్చాత్తాపపటం... ఓహో! స్త్రీ కూడా విచ్చలవిడిగా తిరిగి అదే వాదాన్ని చేస్తే మీ పురుషులు భరించగలరా?'

'అయితే! నేను తిరుగుతున్నానని నువ్వు తిరుగుతావా? అది మాత్ర గొప్పా?'

'నేను స్త్రీని. ప్రేమించిన స్త్రీని. నీలాగా నేను బలహీనురాలిని కాదు. బలహీన క్షణికంగా ప్రవేశించిన యుక్తా యుక్త విచక్షణతను కోల్పోను. కుటుంబ ధర్మాన్ని అతి క్రమించను. ప్రేమ వొక సాధనం. మనోనిగ్రహం వున్న వ్యక్తులే ప్రేమను ఆరాధనగా మార్చుకోగలరు. తాము సుఖించి, యితరులను సుఖపెట్టగలరు. నన్ను ప్రేమించిన వ్యక్తిని చూసి పురుషులంతా సిగ్గుపడాలి'

'అంటే....?'

'పర పురుషుడితో నీ భార్యను చూసి నిజానిజాలు తెల్సుకోకుండా యింతగా గింజుకొంటున్న నువ్వు– పర స్త్రీలతో నువ్వు తిరిగితే నీ భార్య ఎంత బాధపడ్తుందోనని వొక్క క్షణం ఆలోచించావా? నీ పరుషాహంకారానికి గుణపాఠం చెప్పేను.'

'అయితే నన్ను క్షమిస్తున్నావా?'

'నీ లాంటి భర్తలను ఏ స్త్రీ కూడా క్షమించదు'

'శారదా ప్లీజ్... నన్ను క్షమించు.. ఐ లౌయూ'

'పిచ్చిమాటలు వద్దు. నువ్వు నేర్చుకున్న నీతి ఏమిటో చెప్ప'

'భార్యభర్తలు వొకరితో వొకరు పోటీ పడి విచ్చలవిడిగా తిరిగి కుటుంబాలని నాశనం చేసుకోవటం కన్నా, బలహీనతలను నిగ్రహించుకోవటం యీనాటి అవసరం. అది తపస్సు.

'అంతేనా?'

'యింకా ఏమన్నావుంటే చెప్ప, తెల్సుకొని యిక మీదట ఆచరిస్తాను'

'పెళ్ళినాడే భార్యభర్తలు 'ధర్మేచ అర్థేచ కామేచ నాతిచరామి' అని వొక ఒప్పందం చేసుకుంటారు. జీలకర్ర, బెల్లం కన్నా మంగళసూత్రం కన్నా. తలంబ్రాలకన్నా యీ వొప్పందే వివాహ వ్యవస్థకు పునాది. యీ వొప్పందాన్ని ఎక్కువగా వుల్లంఘించేది నీలాంటి పురుషులే. కానీ నీలాంటి వాళ్లే వొక్క సత్యాన్ని గ్రహించుకోవాలి. సృష్టికర్త స్త్రీకి నిగ్రహ శక్తిని, క్షమాగుణాన్ని యిచ్చాడు. దాన్ని మీరు బలహీనతగా భావించి ఆయుధంగా వాడుకొంటున్నారు. కానీ వరప్రసాదాల్లాంటి ఆ గుణాల్ని పురుషులు పదే పదే పరీక్షకు పెట్టడం, పురుషులకి క్షేమం కాదు.'

మూర్తి తలవంచుకొన్నాడు. అతని చూపులు ఆమె పాదాలని స్పృశిస్తున్నాయి!